
కొండాపూర్ కొత్తగూడలోని వినాయక మండపంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, మండప నిర్వాహకులు


గోపన్‌పల్లిలో.. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవికుమార్‌యాదవ్, స్థానికులు


శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జగదీశ్వర్‌గౌడ్ తదితరులు


ఎన్టీఆర్ కాలనీలో.. గణనాథుని సన్నిధిలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తదితరులు

గంగమ్మ ఒడికి గణనాథులు

శోభాయమానంగా శోభాయాత్ర

శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ప్రశాంతంగా నిమజ్జనాలు


చందానగర్ గంగారం పెద్ద చెరువులో నిమజ్జనం

'జై గణేష్....జైజై గణేష్.. జైబోలో గణేష్ మహరాజ్‌కీ అంటూ భక్తుల నినాదాలు మారుమోగాయి. మంగళవారం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో గణేష్ నిమజ్జనాలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ళకు అనుగుణంగా యువత నృత్యాలు.. చిన్నారుల కేరింతలు.. భక్తిపాటలతో సందడి నెలకొంది. గణనాథులను నిమజ్జనానికి తరలించే వాహనాలను పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించి స్వామి వారిని ఊరేగింపుగా తీసుకొచ్చి నిమజ్జనం చేశారు. దుర్గంచెరువు, మల్కంచెరువు కాయిదమ్మకుంట, కొత్తకుంట, గురునాథంచెరువు, గంగారం, నల్లగండ్ల చెరువు వద్ద ఉన్న గణేష్ నిమజ్జన కోనేర్ల వద్ద కోలాహలంగా నిమజ్జనాలు సాగాయి. నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. – శేరిలింగంపల్లి జోన్‌బృందం


గంగారం పెద్ద చెరువు వద్ద గణేషుడికి హారతి ఇస్తున్న మహిళ


మాదాపూర్‌లో..



గంగారం చెరువు వద్ద..


శేరిలింగంపల్లి గోపిచెరువులో గణేషుల నిమజ్జనం


తారానగర్ తుల్జాభవాని యూత్ అసోసియేషన్ గణేషుడి ఊరేగింపు


కొండాపూర్ శ్రీనివాస కాలనీలో..




శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో నిమజ్జనానికి గణేషులను తరలిస్తున్న దృశ్యం


గోపన్‌పల్లి వీకర్ సెక్షన్ కాలనీ ముదిరాజ్ యూత్ అసోసియేషన్ గణేషుడి పూజల్లో నిర్వాహకులు



తారానగర్ వరసిద్ధి వినాయక లడ్డూను రూ.4.51 లక్షలకు దక్కించుకున్న గొల్లపల్లి సత్తిరెడ్డి


తారానగర్ తుల్జాభవాని యూత్ లడ్డూను రూ.3.51 లక్షలకు రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిన్న లడ్డూను రూ.1.51 లక్షలకు మల్లేష్ ముదిరాజ్ దక్కించుకున్నారు

దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

ఎమ్మెల్యే గాంధీ

చందానగర్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్‌ప్లాట్స్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. మంగళవారం గోకుల్ ప్లాట్స్‌లో సుమారు రూ.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం గోకుల్ ప్లాట్స్‌లో ఎమ్మెల్యే సీడీపీ నిధులు రూ.8 లక్షలతో చేపట్టిన శంకరయ్య యాదవ్ పార్కు సుందరీకరణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీవాసులు సాంబశివరావు, బ్రిక్ శ్రీను, గుమ్మడి శ్రీనివాస్, పితాని శ్రీనివాస్, సంజీవరెడ్డి, శివాజీ, బృందరావు, సాంబయ్య, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి


తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం అంజయ్యనగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం సర్కారుకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలే గెరిల్లా యుద్ధాన్ని ప్రకటించారన్నారు. కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి కన్వీనర్ రాఘవేంద్రరావు, నాయకులు ఆంజనేయులు సాగర్, మన్యంకొండ, ఆత్మారావు, గాయత్రి, వరలక్ష్మీ, పద్మ, రేఖ, సరోజ పాల్గొన్నారు.

అమరవీరులను స్మరించుకోవాలి..

రాయదుర్గం: రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవాలని ఏబీవీపీ హెచ్‌సీయూ అధ్యక్షుడు బాలకృష్ణ అన్నారు. విమోచన దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఆశయాలకు అనుగుణంగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్, ఏబీవీపీ హెచ్‌సీయూ కార్యదర్శి సాక్షి, ఎస్‌డబ్ల్యూసీ సభ్యులు సందీప్, దేవేందర్, సభ్యులు పాల్గొన్నారు.

ఎంఐజీ కాలనీలో ..

శేరిలింగంపల్లి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని భెల్ ఎంఐజీ కాలనీలో బీజేపీ నాయకులు నిర్వహించారు. టి.మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


భెల్ ఎంఐజీ కాలనీలో జెండా ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు మహిపాల్‌రెడ్డి



హెచ్‌సీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ

ఘనంగా విశ్వకర్మ జయంతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ విశ్వకర్మ ఆలయంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు మయబ్రహ్మ, దేవేంద్రచారి, ప్రసాద్, విష్ణు, చంచయ్య, విష్ణు, ప్రభాకర్‌చారి పాల్గొన్నారు.

లోన్ ఇస్తామంటూ.. సైబర్ మోసం

రూ. 93 వేలు పోగొట్టుకున్న రిటైర్డ్ ఉద్యోగి

పటాన్‌చెరు టౌన్: లోన్ ఇస్తామంటూ సైబర్ మోసానికి పాల్పడిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని గౌతంనగర్ కాలనీకి చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగికి సెప్టెంబర్ 5 వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి లోన్ ఇప్పిస్తామని చెప్పడంతో బాధితుడు అపరిచిత వ్యక్తులు చెప్పిన విధంగా జీఎస్టీకి, ప్రాసెసింగ్ చార్జీలకు నగదు చెల్లించాలని చెప్పడంతో పలు దఫాలుగా రూ.93,000 చెల్లించాడు. చివరికి అపరిచిత వ్యక్తులు స్పందించకపోవడంతో బాధితుడు తాను మోసపోయినట్టు గుర్తించి, ముందుగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి, అనంతరం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

క్రెడిట్ కార్డు పేరుతో.. రూ.65 వేలు కాజేశారు..

క్రెడిట్ కార్డు పేరుతో ఓ ప్రైవేటు ఉద్యోగి నుండి సైబర్ మోసగాళ్లు రూ. 65 వేలు కాజేసిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు డివిజన్ పరిధి శాంతినగర్ కాలనీకి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగికి ఈనెల 14వ తేదీన క్రెడిట్ కార్డ్ కస్టమర్ కేర్ నుండి కాల్ చేస్తున్నాం అంటూ వివరాలు చెప్పాలని అడిగారు.దీంతో బాధితుడు వివరాలు చెప్పగా, అతని ఖాతా నుండి రూ. 65 వేలు నగదు డ్రా అయినట్టు మెసేజ్ వచ్చింది. దీంతో బాధితుడు తాను మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఘనంగా 'ప్రజాపాలన' దినోత్సవం


శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జెడ్‌సీ ఉపేందర్‌రెడ్డి


జాతీయ జెండాను ఆవిష్కరించిన కమాండెంట్ సన్నీ

శేరిలింగంపల్లి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పి.ముకుంద్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొండాపూర్ 8వ బెటాలియన్‌లో..

గచ్చిబౌలి: కొండాపూర్ 8వ బెటాలియన్‌లో ప్రజా పాలన దినోత్సవాన్ని కమాండెంట్ సి.సన్నీ ప్రారంభించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. అడిషనల్ కమాండెంట్ బీవీ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ రహమాన్ పాల్గొన్నారు.

చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ..

చందానగర్: చందానగర్ సర్కిల్- 21 కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి, కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గచ్చిబౌలి: కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అంజయ్యనగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. రోడ్డుపై వేసిన వ్యర్థాల కారణంగా ఇబ్బందులుపడుతున్నామని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ నాయకులు విక్రం, చారి, సాగర్, లక్ష్మీబాయి, నాగరాజ్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


అంజయ్యనగర్‌లో రోడ్డు పక్కన వేసిన వ్యర్థాలను పరిశీలిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

స్వచ్ఛ గ్రామాలు, పట్టణాలే లక్ష్యంగా..


కార్యక్రమంలో పాల్గొన్న డీసీ మోహన్‌రెడ్డి, కార్పొరేటర్ మంజుల

చందానగర్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని సర్కిల్ 21 కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డిలు హాజరయ్యారు. స్వచ్ఛ గ్రామాలు, పట్టణాలు లక్ష్యంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వభావ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత నినాదంతో కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలు రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతో దీన్ని చేపడుతున్నామన్నారు. మహాత్ముని జయంతి వేడుకల సందర్భంగా ప్రతి కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా తదితరులు

రాయదుర్గం: తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై మంగళవారం ఖాజాగూడలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో చెన్నంరాజు, జంగయ్యయాదవ్, రమేష్‌గౌడ్, నారాయణ, అంజమ్మ, రాజుముదిరాజ్, యాదగిరి, తిరుమలేష్, మధు నవాజ్ బాలమణి, సుగుణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గణేశ్‌గడ్డ ఉత్సవాలు



పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ సమీపంలోని గణేశ్‌గడ్డ ఆలయంలో మంగళవారం ఉత్సవాలు ముగిశాయి. స్వామి వారిని వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో గణపతి హోమం చేశారు.అనంతరం పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈఓ శశిధర్, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ తెలిపారు.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మరువలేనిది


మియాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మియాపూర్: భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచం గర్వించదగ్గ పోరాటమని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ అన్నారు. మంగళవారం ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో మియాపూర్ ఆల్విన్‌క్రాస్ రోడ్డు నుండి కామ్రేడ్ తాండ్రకుమార్ విగ్రహం వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఆయన హాజరై మాట్లాడుతూ... నాటి హైదరాబాద్ నిజాం సర్కార్ ఆగడాలను ఎండగడుతూ గ్రామాలలో ప్రజలు పోరాటాలు చేశారని ఈ పోరాటానికి నాటి కమ్యూనిస్టు నాయకుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్, లక్ష్మక్క, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, కమలమ్మ, మల్లు స్వరాజ్యం లాంటి యోధులు పోరాడారని గుర్తు చేశారు. నేటికి రాష్ట్రంలో సాగుభూమిలేని వ్యవసాయ కూలీలు ,ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని ప్రభుత్వ భూములు వారికి పంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంసీపీఐయూ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, రమేష్, సుకన్య, కళావతి, పుష్ప, దానయ్య, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మియాపూర్: చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మాణిక్యం తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్‌లోని హేమదుర్గ ఎలైట్ అపార్ట్‌మెంట్ సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నాడని గత నెల 16వ తేదీ స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అతని గురించి ఆరా తీయగా ఏ సమాచారం లభించలేదు. దీంతో ఆ వ్యక్తి (50)ని మియాపూర్ పోలీసులు చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా సోమవారం మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తి సమాచారం తెలిసినట్లయితే మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

వృద్ధులకు మందుల పంపిణీ

కూకట్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్‌సీ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బీజేపీ నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూకట్‌పల్లి ఆల్విన్‌కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.